

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

శుక్రవారం,19 డిశంబర్ 2025

8 పేజీలు


## మంత్రి నాదెండ్లను,జిల్లా యంత్రాంగాన్ని

# అభినందించిన సీఎం





- 22ఎ భూ సమస్యల పరిష్కారం
- నాటుసారా రహిత జిల్లాగా ఏలూరు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఒక్కరోజులోనే 22ఎ భూసమస్యలకు సంబంధించి 1147 దరఖాస్తులను పరిష్కరించి, 142. 04 ఎకరాల భూమిని 22ఎ నిషేధిత భూముల జాబితా నుండి తొలగించదానికి తీసుకున్న చర్యలపై జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్,అందుకు కృషి చేసిన జిల్లా యంత్రాగాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి అభినందించారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన గురువారం రెండో రోజు జిల్లా కలెక్టర్ల సదస్సులో రాష్ట్ర పౌర సరఫరాలు శాఖ,ఏలూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ ఇటీవల ఏలూరు లో 22ఎ భూ సమస్యల పరిష్కారానికి నిర్వహించిన 'మెగా22ఎ భూసమస్యల పరిష్కారవేదిక' కార్యక్రమం నిర్వహించి ప్రజలనుండిఅందిన1199 ధరఖాస్తులలో అదేరోజు1147 దరఖాస్తులకు సంబందించిన భూరికార్డులను పరిష్కరించి 142.04ఎకరాల భూములను 22ఎ నిషేదిత భూముల జాబితా నుండి తొలగించడం జరిగిందని ముఖ్యమంత్రికి తెలియజేసారు. ఈవిషయంపై ముఖ్యమంత్రి స్పందిస్తూ ఏలూరు జిల్లాలో చేపట్టిన కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకుని రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలలో 22ఎ భూ సమస్యల పరిష్కారంపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈసందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్,ఏలూరు జిల్లా యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి అభినందించారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో అక్రమ మద్యాన్ని అరికట్టి,నాటుసారా రహిత జిల్లాగా ఏలూరు జిల్లాను రూపొందించేందుకు తీసుకున్న చర్యలను సవివరంగా ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లాలోని 15 మండలాలలోని 140 గ్రామాలలో నాటుసారా,

- తరువాయి 2లో..

## ప్రజల సానుకూల స్పందనలో రాష్ట్రంలోనే

# మేటిగా నిలిచిన ప.గో.జిల్లా..

**- కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కు హాజరైన జిల్లా కలెక్టర్ నాగరాణి,జిల్లా ఎస్‌పి ఆస్మి**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** 26 జిల్లాల ర్యాంకింగ్‌లో ఎరువులులభ్యత, ప్రజా పంపిణీ వ్యవస్థ, ఆర్‌ఓఆర్‌సర్వే, మహిళల పై నేరాల కట్టడి మొదటి స్థానంలో నిలువగా, విద్యుత్ సర్వీసులు, మాదక ద్రవ్యాల నియంత్రణ, ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ, ప్రజా వైద్యం, ఆర్ అండ్ ఎస్ రిజిస్ట్రేషన్లురెండోస్థానంలో నిలిచాయి. ఆర్టీసీ బస్సులు,దీపం2.0 పథకం అమలు,శానిటేషన్ మూడోస్థానంలో నిలువగా, పంచాయతీ సేవలు నాలుగో స్థానంలో ఉన్నాయి. ఎఫ్‌లైన్ సర్వే, ఏపీఎస్‌ఆర్టీసీ బస్ స్టేషన్లు,అన్నా క్యాంటీన్ల నిర్వహణ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, విత్తనాలు అంశాలపై వరుసుగా 8నుండి13 ర్యాంకుల వరకు పొందడం జరిగింది.కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మత్స్యకార పథకం ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన పథకం ద్వారా అందిస్తున్న యూనిట్లపై మాట్లాడుతూ ఐదు రూపాయలు రూపాయల యూనిట్ విలువతో బోట్స్ ఇవ్వవచ్చునని, వాటిలో 33 అడుగుల బోటు,150 కేజీల వల, 5హార్స్ పవర్ మోటార్ వస్తుందన్నారు. అలాగే బోట్స్ యూనిట్ రూ.5 లక్షల కాకుండా, యూనిట్ విలువ రూ.ఒక లక్ష, రెండు లక్షలు,మూడు లక్షలుగా ఉంటే ఎక్కువ మంది లబ్ధిదారులు తీసుకుంటారని తెలిపారు.ఈ పథకం ద్వారా అలాగే మోపెడ్స్, ఆటోలు కూడా ఉన్నాయన్నారు. అదేవిధంగా రూ.20 నుండి రూ.25 లక్షల యూనిట్ కాస్ట్ విలువచేసే వాహనాలు ఉన్నాయని వాటి స్థానంలో యూనిట్ విలువ రూ.12 లక్షల వ్యయంతో వాహనాలు అందించేలా ఉంటే బాగుం టుందని సమావేశంలో వివరించారు.రాష్ట్ర సచివాలయంలో రాష్ట్రముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన రెండు రోజుల కలెక్టర్ల సమావేశం గురువారంతో ముగిసింది.

## ఉమ్మడి ప.గో.జిల్లా ఏసీబీ డీఎస్పీగా కృష్ణారావు బాధ్యతల

# స్వీకారం



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అవినీతి నిరోధక శాఖ (ఏసిబి) డీఎస్పీగా జి.వి. కృష్ణారావు ఏలూరులోని ఏసీబీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.ఈయన 1991 బ్యాచ్ ఎస్ఐగాఉమ్మడి తూర్పుగోదావరిజిల్లాలో పనిచేశారు. తదనంతరంపశ్చిమగోదావరిజిల్లాలోని చింతలపూడి, పెరవలి పోలీస్

- తరువాయి 2లో..





## ఏలూరుకు రానున్న తమిళనాడు బీజేపీ నేత అన్నామలై

**22న ఏలూరు అటల్ మోడీ సుపరిపాలన యాత్ర**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరులో ఈనెల 22వ తేదీన నిర్వహిస్తున్న అటల్–మోడీ సుపరి పాలన యాత్రకు ముఖ్యఅతిథిగా మాజీ ఐపీఎస్ అధికారి, తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై హాజరుకానున్నా రని,ఈ కార్యక్రమాన్ని ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్ కోరారు. గురువారం ఏలూరులోనిజిల్లాబిజెపి కార్యాలయంలో సుపరిపాలనయాత్రబ్రోచర్‌ను బిజెపిజిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆధ్వర్యంలో ఈనెల 11న ధర్మవరంలో

- తరువాయి 2లో..

## మాజీ సీఎంను కలిసిన మాజీ డిప్యూటీ సీఎం



**అమరావతి/తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నందు మర్యాద పూర్వకంగామాజీ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ కలిశారు. ముందస్తుగా కొట్టు సత్యనారాయణ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైలులో 18 కిలోల

# గంజాయి పట్టివేత



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఈగల్ ఐజిపి ఆ.కే. రవికృష్ణ,జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు, ఈగల్, ఏలూరు పోలీస్,జి ఆర్ పి,పిఎఫ్ సిబ్బంది సంయుక్తంగా గురువారం ఏలూరు రైల్వే స్టేషన్‌లో తనిఖీ చేశారు. ఒడిస్సా నుంచివచ్చేరైళ్లలో గంజాయి గురించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలాప్పుజహా ఎక్స్ప్రెస్ రైలులో సుమారు 18కేజీల గంజాయి గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనంచేసుకున్న గంజాయిని సంబంధిత జిఆర్‌పి అధికారులకు అప్పగించారు. ఈగల్ ఆర్ఎస్ఐ బి ఉదయ భాస్కర్,ఏలూరు 1 టౌన్ ఎస్సై సిహెచ్ కె దుర్గ ప్రసాద్, ఇతర పోలీసు సిబ్బంది ఈ దాడిలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన కోసమే న్యాయ విజ్ఞాన సదస్సు






**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ గురువారం నగరంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్లస్ స్కూలు సందర్శించారు.

విద్యార్థులకు 'క్రింది స్థాయిలో అనగా గ్రామ,పట్టణ స్థాయిలో ప్రతి ఒక్కరికి చట్టాల పైన అవగాహన కలగాలని ఉద్దేశంతో ఈ న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తు న్నామని,అందులో భాగంగా బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, బాలల హక్కులు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ తెలియజేశారు,విద్యార్థులే లక్ష్యంగా మాదక ద్రవ్యాలు,మానవ అక్రమ రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు కొందరు ప్రోత్సహిస్తున్నారని, కావున విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించి, విద్యార్థులను మధ్యాహ్న భోజన పదార్థాల నాణ్యత పై వివరాలు అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమములో న్యాయవాది రత్నరాజు క్రాఫ్ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ ఎస్.రవిబాబు ప్రధానోపాధ్యాయురాలు బి.త్రిపుర సుందరి తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జాన్స్ బీఈడీ కళాశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఏలూరు, మేజర్ న్యూస్: స్థానిక సోమవరప్పాడులోని సెయింట్ జాన్స్ బిఈడి కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, ఏలూరు దయాసిస్ వికార్ జనరల్ రెవ. ఫాదర్ డాక్టర్ పి.బాల ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. ఫాదర్ బాల మాట్లాడుతూ ఏసుక్రిస్తు ప్రేమ,శాంతి,మానవాళికి చేసిన సేవలను కొనియాడుతూ స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ వేడుకలలో ఏలూరు దయాసిస్ ఛాన్సలర్ రెవరెండ్ ఫాదర్ టి. ఇమ్మాన్యుయేల్, వేగవరం ప్యారిష్ రెవ. ఫాదర్ మోజెస్, గుడ్ న్యూస్ రెవరెండ్ ఫాదర్ బాలా జోసెఫ్ అసిస్టెంట్ పారిష్ రెవ.ఫాదర్ జేసురాజ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంపత్ కుమార్, అడ్మినిస్ట్రేటర్ సిస్టర్ మేరీ పాల్గొన్నారు.

క్రిస్మస్ సందేశాలతో సహా సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. పండుగ వాతావరణం నెలకొంది.




# కత్తవపాడులో సెమి క్రిస్మస్ వేడుకలు





**ఇరగవరం మేజర్ న్యూస్ :** క్రిస్మస్ సందర్భంగా మండలంలోని కత్తవ–పాడులో ర్యాలీ నిర్వహించినట్లు ఆర్.సి.ఎం చర్చ ఫాదర్ రెవ. నెల్లి జర్జీ చెప్పారు. క్రీస్తు జననం విశిష్టత తెలిజేస్తూ తల్లి మరియా గర్భమందు జన్మించినదంటూ గ్రామంలో వీదులలో ప్రచారం నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సంఘ కాపరి వసంతాడ బాబురావు, సంఘ విశ్వాసులు, పెద్దలు యూత్ నాయకులు పాల్గొన్నారు.

# వడలి సొసైటీలో ఎరువుల అమ్మకాల పరిశీలన



పెనుగొండ ,మేజర్ న్యూస్: పెనుగొండ మండలంలోని సొసైటీల్లో రబీ పంటకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని పెనుగొండ మండల వ్యవసాయ అధికారి పి.స్పందన తెలిపారు. గురువారం వడలి సొసైటీలో ఎరువుల అమ్మకాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఎలాంటి అధైర్యానికి లోనుకావాల్సిన అవసరం లేదని ఆమె భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా స్పందన మాట్లాడుతూ పంట అవసరానికి తగిన మోతాదులోనే ఎరువులు వినియోగించాలని సూచించారు. అధికంగా ఎరువులు వాడితే నేల సారత తగ్గడమే కాకుండా పంటలకు అనర్థాలు కలిగే అవకాశం ఉందని హెచ్చరించారు.శాస్త్రీయ పద్ధతుల్లో, వ్యవసాయ శాఖ సూచనల మేరకు ఎరువుల వినియోగం చేయాలని రైతులను కోరారు. ఈ నేపథ్యంలో గురువారం వడలి సొసైటీలో రబీ ఎరువుల అమ్మకాల తీరును ఆమె పరిశీలించారు.ఎరువుల నిల్వలు, విక్రయ విధానం,ధరలు తదితర అంశాలను పరిశీలించి సొసైటీ సిబ్బందికి తగిన సూచనలు చేశారు. రైతులకు యూరియా సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## మంత్రి నాదెండ్లను,జిల్లా యంత్రాంగాన్ని అభినందించిన సిఎం

మొదటిపేజి తరువాయి

అక్రమమద్యం తయారీని గుర్తించి, నాటుసారా, అక్రమ మద్యం తయారీ, అమ్మకాలపై ఉక్కుపాదం మోపి, అక్రమ మద్యం సరఫరాను కట్టడి చేయడంతోపాటు, ఏలూరు జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా రూపొందించామన్నారు.జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలు, చేయూతతో జిల్లాలో ఎక్కడా కూడా అక్రమ మద్యం, నాటు సారా తయారీదార్లు వాటి జోలికి వెళ్లకుండా గౌరవప్రదమైన జీవితం సాగిస్తున్నారని తెలిపారు. సమస్య మూల కారణాన్ని తొలగించేందుకు, సమస్య మళ్లీ తలెత్తకుండా ఉండేలా జిల్లా యంత్రాంగం తీసుకుని చర్యలతో సత్ఫలితాలను సాధించామని కలెక్టర్ ముఖ్యమంత్రికి తెలియ జేసారు. అక్రమ మద్యం, నాటుసారా, గంజాయి లపై ఉక్కుపాదం మోపాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆశయానికి తగినవిధంగా ఏలూరు జిల్లా లో యంత్రాంగం తీసుకున్న చర్యలు మంచి సత్ఫలితాలను ఇచ్చాయని జిల్లా కలెక్టర్ వెట్రిసెల్విని ముఖ్యమంత్రి అభినందించారు.

## ఏలూరుకు రానున్న తమిళనాడు బీజేపీ నేత అన్నామలై

మొదటిపేజి తరువాయి

ప్రారంభమైన సుపరిపాలన యాత్రకు ప్రతి జిల్లాలో ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోందన్నారు. అటల్ మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా మాజీ ప్రధాని,భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహ ఆవిష్కరణతో పాటు బహిరంగ సభ ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఈ సభకు భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని విక్రమ్ కిషోర్ కోరారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శరణాల మాలతీరాణి,జిల్లా ప్రధాన కార్యదర్శులు నగరపాటి సత్య నారాయణ,గాది రాంబాబు, జిల్లా కోశాధికారి మాటూరి రవికాంత్, పలువురు జిల్లా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉమ్మడి ప.గో.జిల్లా ఏసీబీ డీఎస్పీగా కృష్ణారావు బాధ్యతల స్వీకారం

మొదటిపేజి తరువాయి

స్టేషన్లోపనిచేశారు. తరువాత సిఐగా పదోన్నతిపొందిఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పాలకొల్లు, ఏలూరు ఇంటెలిజెన్స్ ఆఫీసులో, జిల్లా క్రైమ్ రికార్డ్ బ్యూరోలోపనిచేశారు.2020 సంవత్స రంలో డిఎస్పీగాపదోన్నతి పొందిఏలూరు ఇంటెలి జెన్స్ ఆఫీసులో డిఎస్పీగాపనిచేసితరువాత పాల కొండ డి.ఎస్.పిగా, ఏపీఎస్పీ 8వ బెటాలియన్లో డీఎస్పీ గాపనిచేసి అవినీతి నిరోధ కశాఖ (ఏసిబి)డీఎస్పీగా గురువారం ఏలూరు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

అవినీతి సమాచారంపై ప్రజలు నిర్భ యముగా ఫోన్ ద్వారా కానీ,ఆఫీసుకు వచ్చిగాని తెలియజేయ వచ్చని కోరారు. అదేవిధంగా టోల్ ఫ్రీ నెంబర్ 1064కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వవచ్చని, అంతే కాకుండా డీఎస్పీ మొబైల్ నెంబర్ 9440441657కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చినవారి పేరుగోప్యంగా ఉంచుతాము అని డిఎస్పీ కృష్ణారావు తెలిపారు.

## ఉపాధి హామీ శ్రామికులకు వేతన బకాయిలు చెల్లించాలి

**పోడూరు,మేజర్న్యూస్ :** ఉపాధిహామీ శ్రామికుల వేతన బకాయిలు వెంటనే విడుదలచేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మూడే మోజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం ఆనందపేటలో గురువారం వ్యవసాయ కార్మికసంఘం మండల సభ నిర్వహించారు.

ఈసందర్భంగా మోజేష్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు వేతన బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి కార్మికులకు రూ.600 వేతనం ఇవ్వాలన్నారు. వ్యవసాయ పనులు లేక ఇబ్బందులకు గురవుతున్న కూలీలకు 200 రోజులు పనికల్పించాలని కోరారు.ఈకార్యక్రమంలో తరపట్ల పద్మ, విప్పర్తి చంద్రకళ,తులా సత్యనారాయణ,పల్లి సూర్యనారాయణ,కె లక్ష్మి, కె.సతోభాయి,ఎం మంగ,రంప బేబీ,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం కళ్ళు తెరిపించేలా రజకుల నిరసన




### - ఢిల్లీ వేదికగా ఏపీ ఓబీసీ నేతల ఘర్జన

**న్యూఢిల్లీ / ఏలూరు,మేజర్ న్యూస్ :** రజక సామాజిక వర్గాన్ని ఎస్సీ జాబితాలో చేర్చాలనే దశాబ్దాల కాలపు డిమాండ్‌ను పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీలో ఉద్యమం తీవ్రరూపం దాల్చింది. చాటపర్తి పోసి బాబు మాట్లాడుతూ రజకులు ఆర్థికంగా, సామాజికంగా ఎంతో వెనుకబడి ఉన్నారని, పక్క రాష్ట్రాల్లో వారికి ఉన్న ఎస్సీ హోదాను ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేయకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. ఇది కేవలం డిమాండ్ మాత్రమే కాదని, వారి సామాజిక భద్రతకు సంబంధించిన రాజ్యాంగబద్ధమైన హక్కు అని ఆయన స్పష్టం చేశారు. బీసీల జనాభా గణనను తక్షణమే చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. జనాభా నిష్పత్తికి అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు జరగడం లేదని,కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ ఎత్తి చూపారు. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకే బీసీలను వాడుకుంటున్నారని, చట్టసభల్లో (పార్లమెంట్ అసెంబ్లీలు) బీసీలకు కనీసం 33శాత ం రిజర్వేషన్లు కల్పించే వరకు ఈ పోరాటం ఆగదని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత్ ఓబీసీ జాతీయ కార్యదర్శి డా ఇప్పనగండ్ల శ్రీనివాస్ రాష్ట్ర మహిళా కార్యదర్శి దేవరకొండ రమాదేవి మహిళా అధ్యక్షురాలు మనుబర్తి లలిత రాష్ట్ర కార్యదర్శి తులసిపాటి కృష్ణంరాజు కొనిదే గోపి కృష్ణ బత్తుల వెంకటేష్ రామలక్ష్మి సోనీ తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థుల సమస్యలపై ఏఐఎస్ఎఫ్ ధర్నా




**కుక్కునూరు,మేజర్ న్యూస్ :** విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిందని,తక్షణమే వాటిని నెరవేర్చాలని సీపీఐ కుక్కునూరు మండల సెక్రటరీ కురాకుల. బాబూరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ పిలుపులో భాగంగా ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఏఐఎస్ఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆందోళన నిర్వహించారు.అనంతరం విద్యా రంగ సమస్యలపై కుక్కునూరు ఎమ్మార్వో రమేష్ బాబుకి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కమిటీ సభ్యులు శౌర్య, క్రాంతి చైతన్య, ప్రేమ్, వరుణ్, లక్కీ, బ్రహ్మ తేజ, ఆదర్శ్, అరుణ్, ప్రశాంత్, రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ ఆటలు పోటీల్లో త్రో బాల్ మహిళా టీంకు ప్రథమ స్థానం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జిల్లా స్థాయి ఉపాధ్యాయ ఆటలు పోటీల్లో జంగారెడ్డిగూడెం త్రో బాల్ టీం మహిళా ఉపాధ్యాయులు ప్రథమ స్థానాన్ని సాధించారు.ఈ సందర్భంగా గెలుపొ ందిన టీంను మెడల్స్‌తో సత్కరించారు. గురువారం జరిగిన డివిజన్ స్థాయి టీములన్నిటిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆటగాలని కలిపి రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు జిల్లా టీంగా పంపడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ జిల్లా స్థాయి టీంలో జంగారెడ్డిగూడెం డివిజన్ నుండి ఆరుగురు మహిళ ఉపాధ్యాయులు ఎంపిక కావడం విశేషం.

సందర్భంగా వారందరికీ మండల విద్యాశాఖ తరపున మండల విద్యాశాఖ అధికారులు బి రాముడు జి రాములు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండల స్థాయి స్పెల్ బి పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



**భీమడోలు,మేజర్ న్యూస్ :** భీమడోలు హైస్కూల్ కేంద్రంగా గురువారం నిర్వహించిన మండల స్థాయి స్పెల్ బి,పాఠశాల స్థాయి కెరియర్ ఫెస్ట్. కార్యక్రమాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని,మండల విద్యాధికారి శ్రీనివాసరావు, ప్రధాన ఉపాధ్యాయురాలు శేష పద్మజ తెలిపారు. మండల స్థాయి స్పెల్ బి కార్యక్రమంలో ప్రతి పాఠశాల నుంచి ఆరు నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు తరగతికి ఒకరు వంతున విద్యార్థులు హాజరయ్యారు. మండల స్థాయిలో ఆగడాల లంక ఆరవ తరగతి విద్యార్థి హేమంత్, భీమడోలు హై స్కూల్ నుంచి ఏడవ తరగతి విద్యార్థి జి హేమంత్,ఎనిమిదవ తరగతి విద్యార్థిని కె ఏ ఆశాబి,9వ తరగతి విద్యార్థి ప్రహ్లాద్ పదవ తరగతి విద్యార్థి కె.యశ్వవి మండల స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కెరియర్ ఫెస్ట్ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు తమకు ఆసక్తిగల వృత్తిపరమైన వేషధారనతో పాల్గొని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయాలని మండల విద్యాధికారి తెలిపారు.

# 13 ఏళ్ల బాలుడికి అరుదైన గుండె ఆపరేషన్

### - వేణు సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వైద్యులు వెల్లడి

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం మండలం వేగవరం గ్రామానికి చెందిన వేణు సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వైద్యులు వేణు తెలిపిన వివరాల ప్రకారం 13 సంవత్సరాలు వయసు కలిగిన నాగ సూరిబాబు అనే బాలుడికి అరుదైన గుండె ఆపరేషన్ చేశారు. గుండెలో చిన్నపాటి రంధ్రం ఏర్పడడంతో శస్త్రచికిత్స చేసి రంధ్రాన్ని మూసివేయడానికి డివైస్ వేసినట్లు తెలియజేశారు.

గుండెలో ఇటువంటి రంధ్రాలు ఏర్పడడం వల్ల ఆయాసం వచ్చి పిల్లలు ఇబ్బంది పడుతూ ఉంటారని, అంతేకాకుండా ఎదుగుదలలో లోపాలు ఏర్పడతాయని, వాటి నివారణకు ఇటువంటి ఆధునిక శస్త్ర చికిత్స అవసరమని అన్నారు. సహజంగా ఇటువంటి వాటికి ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాల్సి ఉంటుందని, ఓపెన్ హార్ట్ సర్జరీ చేయకుండా, కాలు ద్వారా నేరుగా రంధ్రాన్ని మూయడానికి డివైస్ క్లోజర్ ( గుండెలోని గదుల మధ్య రంధ్రం మూసివేత ) ఆధునిక శాస్త్ర చికిత్స చేసి, బాబు జీవిత కాలాన్ని పెంచినట్లు తెలియజేశారు.ఈ అరుదైన ఆపరేషన్ చేసిన డాక్టర్ వేణును బాబు కుటుంబ సభ్యులు కొనియాడారు.వేణు కార్డియాక్ కేర్ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హాస్పటల్ మేనేజర్ పాతూరి రాజశేఖర్ తెలియ జేశారు.



### మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణకు సిపిఐ నిరసన



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరావు జిల్లా కార్యవర్గ సభ్యులు కారం దారయ్య బాడిశ రాము నిమ్మగడ్డ నరసింహా జెవి రమణ రాజు,తాడిగడప ఆంజనేయరాజు,బాల యేసు సన్నేపల్లి సాయిబాబు కొన్నె లక్ష్మయ్య నాయకులు పుప్పాళ్ళ కన్నబాబు,గురవయ్య,టీవీఎస్ రాజు లక్క లక్ష్మణరావు బేతి కిషోర్ పిట్టా ప్రసాద్ బంధం అర్జున్ ఎస్కే బాజీ తాళ్లూరి నాగరాజు మారిశెట్టి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## లక్కవరం పోలీస్ స్టేషన్ పరిధిలో యువకుడు ఆత్మహత్య





**జంగారె డ్డిగూడెం,మేజర్ న్యూస్ :** లక్కవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న నిమ్మలగూడెంలో ఉరివేసుకుని యువకుడు జంగం రాజేష్ (22) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్న విషాధ ఘటన చోటు చేసుకుంది.కుటుంబ సభ్యులు వెంటనే అతడిని జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు.మృతుడికి భార్య ,ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు.తల్లి వేరే దేశమైన మస్కట్‌లో ఉంటుంది.

## 20 నుండి జరిగే హస్తకళల ఎక్స్‌పోకు 15 రాష్ట్రాల ప్రతినిధులు

### - ఐఎల్‌టిసి కన్వీనర్ నాగ తులసీరావ్




**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఈనెల 20 నుండి 24 వరకు రుస్తుంబాధ లోని అంతర్జాతీయ లేస్ ట్రేడ్ సెంటర్లో నిర్వహించ తలపెట్టిన రెండవ హస్తకళల ఎక్స్ పో కు 15 రాష్ట్రాల ప్రతినిధులు హాజరై స్టాల్స్ నిర్వహించనున్నట్లు ఐ ఎల్ టి సి కన్వీనర్ కలవకలను నాగ తులసి రావు తెలిపారు. గురువారం ఐఎల్‌టిసిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది మార్చిలో నిర్వహించిన మొదటి ఎక్స్పోకు సుమారు 25వేల మంది హాజరైనట్లు తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాలలో సాంప్రదాయ బద్ధంగా తయారుచేసే గృహోపకరణాలతో పాటు వివిధ రకాల వస్తువులు అమ్మకాలు జరుగుతాయి అన్నారు.ఈ సందర్భంగా కిడ్స్ జోన్,ఫుడ్ కోర్ట్ తదితర ఏర్పాటు చేశామన్నారు.

ఈ ఐదు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. బొంబాయి, ఢిల్లీ నుండి బయ్యర్లు వచ్చి ఆర్డర్లు ఇచ్చి కొనుగోలు చేస్తారని నాగ తులసి రావు తెలిపారు. హస్తకళల శాఖ మాజీ చైర్మన్ ఆర్ కే పాస్సి,ఈడి ఆర్కే వర్మ సహకారం అందిస్తున్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ 20వ తేదీన లాంచనముగా ప్రారంభిస్తారన్నారు. నరసాపురం ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాగ తులసి రావు కోరారు. ఈ సమావేశంలో తాండాల నటేష్ కుమార్, అడ్డగళ్ల బాబు, కలవకలను రాజీవ్ చంద్ర, ఈపిసి హెచ్ డిడి రాజేష్ సింగ్, అడ్డగల సాయిబాబా, కావలి నాని తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో ప్రావీణ్యత సాధించాలి



– విద్యార్థులకు ఎమ్మెల్యే ధర్మారాజు సూచన

**భీమడోలు,మేజర్ న్యూస్ :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొని ప్రావీణ్యత సాధించి భవిష్యత్ కాలంలో జీవితంలో స్థిరపడాలని శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు కోరారు. పొలసానిపల్లి బిఆర్ అంబేద్కర్ గురుకులం(బాలికల) పాఠశాలను ఆయన గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ భారతి, గ్రామ సర్పంచ్ షేక్ రహీమా బేగం హసేన ఇటీవల కాలంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి, పోటీలలో పాల్గొని, జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే అర్హత సాధించిన విద్యార్థులను శాసనసభ్యులకు పరిచయం చేశారు. వారు సాధించిన పతకాలను శాసనసభ్యులకు చూపారు. వారిని శాసనసభ్యులు అభినందించారు. ఇదే క్రమంలో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన, కాకినాడలో నిర్వహించిన అండర్ 17 పోటీలలో పాల్గొన్న ఇద్దరు విద్యార్థులు ,అండర్ 14 జూడో విభాగంలో విజేతగా నిలిచిన ముగ్గురు విద్యార్థులు,వాలీబాల్ అండర్ 14 విభాగంలో విజేతలుగా నిలిచిన ముగ్గురు విద్యార్థులు,సాఫ్ట్ బాల్ అండర్ 17 విభాగంలో విజేతలుగా నిలిచిన ఆరుగురు విద్యార్థులు, బేస్బాల్ అండర్ 14 లో విభాగంలో విజేతలుగా నిలిచిన ఏడుగురు విద్యార్థులు,బేస్ వాల్ అండర్ 17 లో విజేతలు గా నిలిచిన ఐదుగురు విద్యార్థులు,సాఫ్ట్ బాల్ అండర్ -14 పోటీల్లో విజేతలుగా నిలిచిన ఇద్దరు విద్యార్థులు, విభాగంలో అజలెటిక్స్ విభాగంలో అథ్లెటిక్స్ విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో విజేతగా నిలిచిన బి.సామ లను శాసనసభ్యులు అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని ప్రతిభ కారణంగా జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత సాధించిన సాఫ్ట్ బాల్ అండర్-17 విభాగంలో అర్హత సాధించిన ఆర్.రోసలీన, ఆర్ సౌమ్య తోపాటు బేస్ బాల్ అండర్ -14 విభాగంలో పాల్గొన్న బి. కీర్తన లను శాసనసభ్యులు ప్రత్యేకంగా అభినందించి వారిని తగు రీతిలో సత్కరించారు తగు రీతిలో సత్కరించారు.

## సిఎంకు బిజినెస్ రిఫార్మర్ అవార్డు పట్ల ఎమ్మెల్యే రాధాకృష్ణ హర్షం



**తణుకు,మేజర్ న్యూస్ :** ప్రతిష్టాత్మకమైన ఎకనమిక్ టైమ్స్ సంస్థ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు ప్రకటించడం రాష్ట్రానికి గర్వకారణమని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు.ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నో సంస్కరణలను చంద్రబాబు నాయుడు ధైర్యంగా ముందుకు తీసుకెళుతుండడం పట్ల హర్షం తెలియజేశారు. కూటమి పాలనలో సంస్కరణలు, వేగం, విశ్వాసంపై చూపిన నిబద్ధతకు ఈ అవార్డు రావడం నిదర్శనమని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు నాయుడు నాయకత్వం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. పెట్టుబడుల ఆకర్షణ , సంస్కరణాత్మక పాలనకు చంద్రబాబు ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పారు. రాబోయే రోజుల్లో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించడంతోపాటు చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి మరిన్ని సంస్కరణలు తీసుకురావాలని ఎమ్మెల్యే రాధాకృష్ణ ఆకాంక్షించారు.

## నారుమళ్ళపై రైతులకు అవగాహన : ఎఓ శ్రీనివాస్



**ఉండి,మేజర్ న్యూస్:** మండలంలోని పెద్ద పుల్లేరు, వాండ్రం గ్రామాల్లోని రైతులకు వరి నారుమళ్ళవిషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వారికి వివరించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి నిమ్మల శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు 20,500 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన పి పి సి కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరిగిందని ఇక మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు లక్ష గోనే సంచులు 15 రైతు సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉంచామని వారన్నారు.

రైతులకు యూరియా కొరత లేకుండా చూడడానికి సొసైటీలో 100 టన్నులు, ప్రైవేటు దుకాణాల్లో 125 టన్నులు నిల్వ ఉంచినట్లు వారు తెలిపారు. యూరియా విషయంలో రైతులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సూర్య కళ, శిరీష , రైతులు పాల్గొన్నారు.

## వైఎస్ పాలెంలో బాల వివాహ ముక్త భారత్



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మొగల్తూరుఐసీడీస్ పీఓ బి. ఊర్మిళ ఆదేశముల మేరకు మండలంలోని వైఎస్ పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్లో బాల వివాహ ముక్త్ భారత్ 100 రోజుల కాంపెయిన్ నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఐసీడీస్ సూపర్వైజర్ దుర్గా భవాని మాట్లాడుతూ పేదరికం బాల్య వివాహం పట్ల అవగాహన లేకపోవడం వల్ల బాల్య వివాహలు జరుగుతున్నాయని స్కూల్ పిల్లలకు వివరించారు. విలువలతో కూడిన విద్యా అభ్యసించాలని అన్నారు. బాల్య వివాహనికి వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అంగన్వాడీ కార్యకర్తలు ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

## 22న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పర్యటన విజయవంతం చేయాలి



**టి.నర్సాపురం,మేజర్ న్యూస్ :** ఈనెల 22వ తేదీన ఏలూరు జిల్లాలో జరగనున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పర్యటనను విజయవంతం చేయాలని టి.నర్సాపురం మండల ఇన్చార్జి చిటికిన రమేష్ అన్నారు. మండలంలోని తిరుమలదేవిపేట గ్రామంలో పార్టీ నాయకులు వినయ్ ఇంటివద్ద మండల పార్టీ అధ్యక్షులు సాయి విశ్వనాథ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల పార్టీ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన మండల ఇన్చార్జి రమేష్ మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన జిల్లా కేంద్రమైన ఏలూరు పట్టణంలో ఆశ్రం ఆసుపత్రి సమీపంలో ఏర్పాటు చేసిన మాజీ భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్పాయ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆటోనగర్ ప్రాంతంలో బహిరంగ సభ భారతీయ జనతా పార్టీరాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ తో నిర్వహించ బడుతుంది అని అందుకు మండలం నుంచి ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని ఆయన సూచించారు అనంతరం తిరుమల దేవి పేట గ్రామంలోని గృహాలకు వెళ్లి స్వదేశీ వస్తువుల పట్ల అవగాహనను తెలియజేస్తూ స్వదేశీ వస్తువులనే వినియోగించాలని తెలుపుతూ కరపత్రాలను అందించి స్టిక్కర్లను అందజేశారు ప్రతి ఇంటా స్వదేశీ ఇంటింటా స్వదేశీ నినాదంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సూచించారు టి నరసాపురం మండలం నుంచి సుమారు 60 మందికి పైగా మాజీ ప్రధాని వాజ్పాయ్ విగ్రహ విష్కరణకు హాజరవునున్నట్లు రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం హరిబాబు జట్ల రాంబాబు ఆర్ మల్లేష్ పీవీఎస్ఎస్ రామలింగేశ్వర రావు గొడ్డటి రవీంద్ర మక్కిన శ్యాంసుందర్ అబ్బ దాసరి ప్రసాద్ మధ్యాహ్నపు నాగార్జున పి రమేష్ నాయుడు చిక్కాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు ప్రభోదించిన ప్రేమ,క్షమాపణ సందేశాన్ని అనుసరించాలి






**ఏలూరు,మేజర్న్యూస్ :** స్థానిక సెయింట్ థెరీసా మహిళా స్వయం ప్రతిపత్తి మహిళా కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగావట్లూరు పీఠానికి చెందిన రెవరెండ్ ఫాదర్ ఫ్రాన్సిస్ అస్సేసి పారిస్ ప్రీస్ట్ హాజరై విద్యార్థులకు క్రిస్మస్ సందేశం అందించారు. ఈ సందర్భంగా ఫాదర్ మన రక్షకుడైన యేసుక్రీస్తు జన్మదినాన్ని జరుపుకుంటూ, ఆయన ప్రేమ, క్షమాపణ,నిత్య జీవపు సందేశాన్ని మన జీవితంలో అనుసరించాలి అని అదే నిజమైన క్రిస్మస్ అని అన్నారు.కళాశాల సుపీరియర్ అండ్ కరస్పాండెంట్ మదర్ ఆర్నస్టేన్ పెర్నండేస్ క్రిస్మస్ వేడుకలలో క్రీస్తు ప్రభువు మానవాళికి ఇచ్చిన బహుమానాలు ప్రేమ, సంతోషం, శాంతి, ఆశ అని,ఈ క్రిస్మస్ అందరి జీవిత ల్లో కొత్త ఆశ, ఉత్సాహాన్ని నింపి,రాబోయే సంవత్సరంలో అన్ని విజయాలు చేకూర్చాలని ఆశిస్ తమ ఆశీస్సులు తెలియజేసారు.

కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.సిస్టర్ మెర్సీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థినులు ప్రదర్శించిన క్రీస్తు జననాన్ని గురించిన నాటిక,వివిధ ఆధ్యాత్మిక నృత్యాలు, క్రిస్మస్ గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రధానాచార్యులు డా.సిస్టర్.మెర్సీ,ఉప ప్రధానాచార్యులు డా. సిస్టర్ సునీలరాణి, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా.సిస్టర్ సుశీల మార్గదర్శకత్వంలో న్యూట్రిషన్,డైటిక్స్ విభాగం వారు నిర్వహించారు.

# వేగవంతంగా గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనులు





**– శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు**

**భీమడోలు,మేజర్‌న్యూస్ :** పొలసానిపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం బాలికల పాఠశాల లో శిధిలమైన భవనాల స్థానంలో నూతన భవనాల నిర్మాణానికి మంజూరైన నిధులతో త్వరితగతిన పనులు పూర్తి చేసి భవనాలను అందుబాటులోకి తేవాలని,శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు కోరారు.ఇటీవలకాలంలో పాఠశాలలో ప్రయోగశాల నిర్వహిస్తున్న నాలుగు గదుల భవనం కుప్పకూలింది. ఈ విషయాన్ని సర్పంచ్ రహీమా బేగం హసేన శాసన సభ్యుల దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన స్పందించిన శాసనసభ్యులు సమస్య పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్‌ను సంప్రదించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ నూతన భవనాల నిర్మాణానికి గనులశాఖకు చెందిన రూ.1కోటి మంజూరు చేశారు. నిర్మాణ బాధ్యతలను ఇంజనీరింగ్ విభాగానికి అప్పగించారు. ఇదే క్రమంలో నూతన భవనాల నిర్మాణానికి అనువైన స్థల పరిశీలన చేసేందుకు శాసనసభ్యులు పాఠశాలను గురువారం సందర్శించారు. ఇంజనీరింగ్ విభాగం, పాఠశాల యాజమాన్యం, గ్రామ సర్పంచి తో చర్చలు జరిపారు. భవన నిర్మాణానికి స్థలం ఎంపిక కార్యక్రమాన్ని పూర్తి చేశారు. భవనాల నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశాలను జారీ చేశారు. ఇదే పాఠశాలలో డార్మెట్రీ మరమ్మతులకు మంజూరైన రూ.50 లక్షలతో చేపట్టిన పనులను వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కరణం పెద్దిరాజు,పత్తి మదన్, యుగంధర్ ,తహసిల్దార్ రమా దేవి, మండల పరిషత్ అభివృద్ధి పద్మావతి దేవి,పాల్గొన్నారు.

అంతకు ముందు పాఠశాల ఆ ఆవరణలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సత్కరించారు.

# పార్టీ కోసం పనిచేసిన వారికి అండగా ఉంటాం

**– పాముకాటుకు గురైన కుటుంబానికి రూ.5లక్షల బీమా చెక్కు ఇచ్చిన ఎమ్మెల్యే**



**పెదవేగి,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులు, గౌరవం అందించడమే కాకుండా కష్టాల్లో ఉన్న కార్యకర్తల కుటుంబాలకు సైతం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు.పెదవేగి మండలం కూచింపూడి గ్రామానికి చెందిన వీర్ల రాటమ్మ అనే మహిళ ఇటీవల పొలం పనులకు వెళ్లి పాముకాటుకు గురై మృతి చెందారు.తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వం కలిగిన వీర్ల రాటమ్మకు ఎమ్మెల్యే కార్యకర్తల సంక్షేమం నుంచి మంజూరైన రూ.ఐదు లక్షల రూపాయలను గురువారం దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. అదే విధంగా ఆ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన పలువురు అధికారులు, కూటమి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వాన పత్రికలను పుష్పగుచాలను అందించారు.ఈ కార్యక్రమంలో వడ్డీ కార్పొరేషన్ చైర్పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి , పలువురు, కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధి అందజేసిన విప్ నాయకర్



**నరసాపురం, మేజర్ న్యూస్:** నియోజకవర్గం లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ పలు గ్రామాల్లో పర్యటించి, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితుల నివాసాలకు స్వయంగా వెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు.రూ7,87,498 చెక్కులను గురువారంఈ సందర్భంగా కే.పీ.పాలెం సౌత్ .రామన్నపాలెం, పసలదీవి,సెరేపాలెం,కొత్తపాలెం, ముత్యాలపల్లి తదితర గ్రామాల ప్రజలకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, కష్టకాలంలో పేదల పక్షాన ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి అందేలా తన వంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు.

# కొల్లేరు భూముల హద్దులు నిర్ధారణపై మంచి ఫలితాలు సాధించాలి





**– 11 గ్రామాల సరి హద్దుల పనులు 20 రోజుల్లో పూర్తి చేయాలి : జేసి అభిషేక్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో గురువారం కొల్లేరు అభయ అరణ్య భూములు హద్దులు నిర్ధారణ (ఉమ్మడి తనిఖీపై) అటవీ,రెవెన్యూ,నీటిపారుదల,సర్వేవిభాగాలు,పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మొత్తం కొల్లేరు గ్రామాలు సంఖ్య 55ఉమ్మడి తనిఖీపై గ్రామాల వారీగా సుదీర్ఘంగా జిల్లా జాయింటు కలెక్టరు సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ కొల్లేరు అభయ అరణ్యపరిధి ఏలూరు జిల్లాలో 8 మండలాలు,పశ్చిమగోదావరి జిల్లా 1 మండలం మొత్తం 09 గ్రామాల్లో మొత్తం 55 గ్రామాలలో 77 వేల ఎకరాలు భూమి ఉందని అన్నారు. కొల్లేరు ఉమ్మడి తనిఖీ హద్దులు నిర్ధారణ అటవీ, రెవెన్యూ,నీటిపారుదల, సర్వే విభాగాలు,సంబంధిత శాఖలు పురోగతిపై మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. మొత్తం కొల్లేరు గ్రామాలు సంఖ్య 55 ఉమ్మడి తనిఖీ హద్దులు నిర్ధారణ చేయవలసి ఉండగా 44 గ్రామాలు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 11 గ్రామాలు 20 రోజుల్లో పూర్తి చెయ్యాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు.

సుప్రీంకోర్టు ఆదేశాలు మేరకు పాత మ్యాప్ ప్రకారం అభయ అరణ్య పరిధి సరిహద్దులు నిర్ధారణ గుర్తించుట జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం. అచ్యుత అంబరీష్,నీటిపారుదల శాఖ యస్ఇ దేవప్రకాష్,డియఫ్ వో విజయ,సర్వే సహాయ సంచాలకులు అన్సారీ,రెవిన్యూ, నీటిపారుదల, అటవీశాఖఅధికారులు, డివిజన్ , మండల సర్వేయర్లు, అటవీశాఖ సెక్షన్ అధికారులు, బీట్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్



**కామవరపుకోట, మేజర్‌న్యూస్:** మండలంలోని తడికలపూడి జడ్పీహెచ్‌స్కూల్లో పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, నైతిక విలువలపై మానవత జిల్లా సభ్యులు, మానవత ఎడిటోరియల్ బోర్డు ఛైర్మన్ రామిశెట్టి గంగాధర్ అవగాహన కల్పించారు. పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం క్లాసుల నేపథ్యంలో మానవత ఆధ్వర్యంలో స్నాక్స్ ఇస్తున్నారు. కార్యక్రమంలో మానవత జిల్లా కార్యవర్గ సభ్యులు నెక్కలపూడి సురేష్ బాబు, ప్రెసిడెంట్ పావులూరు గాంధీ, సూర్యప్రకాష్ రావు, సొసైటీ అధ్యక్షులు శివమణి పాల్గొన్నారు.

అలాగే పెదవేగి మండలం వేగివాడ జడ్పీ హైస్కూల్లో మానవత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పదో తరగతి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ మరియు నైతిక విలువలు పట్ల అవగాహన కల్పించారు. ఈ స్కూల్లో కూడా పది విద్యార్థులకు స్నాక్స్ అందిస్తున్నారు. కార్యక్రమంలో మానవత ప్రెసిడెంట్ పావులూరు గాంధీ, మానవత చైర్మన్ గంగాధర్ ప్రసాద్, సభ్యురాలు బొంతు సౌజన్య, విలేజ్ కన్వీనర్ జాదం నరేష్, గుళ్ళ రాంబాబు, హెచ్ఎం. సర్వేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

# ఎమ్మెల్యే బడేటి చంటికి శుభాకాంక్షలు తెలిపిన అప్పల నాయుడు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి)ని తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం జిల్లా అధ్యక్షులుగా ప్రకటించిన నేపథ్యంలో ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులుగా నియమితులైన బడేటి రాధాకృష్ణ (చంటి)కి ఏలూరు జనసేన పార్టీ తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. అందరినీ కలుపుకుని పోయె మంచి మనిషి, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తీరుస్తున్న ఎమ్మెల్యే చంటికి జిల్లా అధ్యక్ష పదవి రావడం శుభ పరిణామం. కూటమి బలంగా ముందుకు సాగడానికి, అందర్నీ సమన్వయ పరుస్తూ, ఎటువంటి విభేదాలకు తావు లేకుండా, ఏలూరులో చాలా మంచి ప్రశాంత వాతావరణం నెలకొందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పోరేషన్ డైరెక్టర్ కావూరి వాణిశ్రీ , జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, నగర అధ్యక్షులు వీరంకి అంజిత్ కుమార్ (పండు), ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, నాయకులు రెడ్డి గౌరీ శంకర్, బోండా రాము నాయుడు, దోసపర్తి రాజు, కూని శెట్టి మురళి కృష్ణ, గొడవర్తి నవీన్, ఎట్రించి ధర్మేంద్ర, జనసేన రవి,వాసా సాయి కుమార్, బుధ్ధా నాగేశ్వరరావు, జనపరెడ్డి తేజ ప్రవీణ్, రాపర్తి సూర్య నారాయణ, నాగదేవ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విరమించుకోవాలి



**– జివో నెం: 590, 107, 108లు రద్దు చేయాలి**

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పి.పి.పి., విధానంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ విరమించు కోవాలని, జీవో నెంబర్ 590,107,108 లను రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో డి.ఎం.అండ్ హెచ్.ఓ కార్యాలయ ప్రాంగణంలోని ప్రభుత్వ వైద్య కళాశాలవద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.ప్రభుత్వం వైద్యకళాశాలలో ప్రైవేటీకరణ ఆపాలని,కూటమి ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలను వ్యతిరేకించాలని, వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఆగేంత వరకు పోరాడుతామని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత వైసిపి ప్రభుత్వం 17 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణాన్ని ప్రారంభిస్తే నేడు కూటమి ప్రభుత్వం అందులో పది ప్రభుత్వ వైద్య కళాశాలలో పిపిపి పద్ధతిలో ప్రైవేటీకరణకు ప్రయత్నిస్తుందని విమర్శించారు.ఈప్రైవేటీకరణను సమర్థిస్తూ చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం పిపిపి పద్ధతిలో వైద్య కళాశాలలను ప్రైవేటీకరిస్తే వైద్య కళాశాలలు తక్షణంనిర్మాణం జరుగుతాయని, మెడికల్ సీట్లు అందరికీ అందుబాటులోకి వస్తాయని,రాష్ట్రంఅభివృద్ధి చెందుతుం దని అబద్ధాలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు.సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్ మాట్లాడుతూ కుటుంబ ప్రభుత్వం ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఆ హామీలను అమలు చేయలేదని విమర్శించారు. అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షులు డి శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రైవేటు వారికి దారాదత్తంచేయాలనిప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఏరియా సహాయ కార్యదర్శి కురెళ్ళ వర ప్రసాద్,అడ్డగర్ల లక్ష్మిఇందిరా, కార్యవర్గసభ్యులు కొండేటి బేబి, మావూరి విజయ,కొల్లూరి సుధారాణి, కొండేటి రాంబాబు,గొర్లిస్వాతి,బళ్లకనకదుర్గా రావు,ఎంఎ హకీమ్,బజంత్రీ శ్రీను, ఉప్పులూరి లక్ష్మి,భవాని,యు.జ్యోతి,యు.జోజిమేరీ, యు.కేశవ రావు, కిషోర్,కాటూరి శ్రీధర్,శారదా, షరీఫ్,రషీద్, ఆదినారాయణ, పొట్టేలు పెంటయ్య, హాజీ,బేతా శంకర్,ఎ.ఐ ఎస్.ఎఫ్ నాయకులు సిద్దు,తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్‌లో జాతీయ స్థాయికి ఎంపికైన గంగరాజు



**యలమంచిలి /నరసాపురం, మేజర్ న్యూస్ :** ఎపి స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాపియన్ షిప్ 45వ రాష్ట్ర స్థాయి పోటీల్లో యలమంచిలి మండలం మట్లపాలెంకు చెందిన గాదిరాజు గంగరాజు పలు పతకాలు సాధించారు. 60 సంవత్సరాలు దాటిన విభాగంలో ఆయన ఈ విజయాలు సాధించడం విశేషం. ఈ పోటీలను రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం పాలపర్రు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల నిర్వహించింది. ఈ పోటీల్లో 60 ఏళ్ళు పై బడిన విభాగాల్లో 5 కి. మీ నడకలో మొదటి స్థానం 800 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానం. జావలిన్ త్రో లో మూడవ స్థానాలను గంగరాజు కైవసం చేసుకున్నారు. గత ఏడాది గుడివాడలో నిర్వహించిన 44వ ఎపి మాస్టర్స్ పోటీల్లో గంగరాజు బంగారు పతకంతో సహా పలు బహుమతులు సాధించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో రాజస్థాన్లోని ఆల్వాలో జరిగిన జాతీయస్థాయి 5కే వాకింగ్ లో పాల్గొని తృతీయ బహుమతి సాధించారు.రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించిన గాదిరాజు గంగరాజుని 2026 జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేసారు. ఈ పోటీలు మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ సమీపంలో గోఖల్పూర్ ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో 2026 ఫిబ్రవరి 13 నుండి 15 వరకు నిర్వహించనున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు 40శాతం మధ్యంతరభృతి ఇవ్వాలి



**– జిల్లా ఎన్జీవో అధ్యక్షులు చోడగిరి శ్రీనివాసరావు**

**నర్సాపురం,మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగులకు మధ్యం తరభృతిగా 40 శాతం ఐ ఆర్ ఇవ్వాలని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఎన్జీవో అధ్యక్షులు చోడగిరి శ్రీనివాస రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఎన్జీవో హాలులో జరిగిన నరసాపురం తాలూకా ఎన్జీవో నూతన కార్యవర్గ ఎన్నికకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం 70 సంవత్సరాల క్రితం ఏర్పడిన ఎన్జీవో యూనియన్ అనేక పోరాటాలు చేసి ఎన్నో సమస్యలను పరిష్కరించుకున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఉద్యోగులు, పెన్షనర్లు, ఉపాధ్యాయులు, ఔట్సోర్సింగ్ సిబ్బంది 12 లక్షల మంది ఎన్జీవో యూనియన్ ఆధ్వర్యంలో పనిచేస్తున్నారని తెలిపారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రివర్స్ పిఆర్సి అమలు చేయడం వల్ల ఉద్యోగులకు తీవ్ర నష్టం వాటిల్లింది అన్నారు. నాలుగు డీఏ లతోపాటు జిపిఎఫ్ కూడా గత ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక డి ఏ అందజేసిందని అన్నారు. 12వ పిఆర్సి కమిటీని వెంటనే వెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్జీవో సంఘం రాష్ట్ర నాయకులు ఏ విద్యాసాగర్ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి కృషి జరుగు తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాప్రధాన కార్యదర్శి నెరుసు రామారావు అసిస్టెంట్ సెక్రెటరీ జనరల్ ఆర్ యస్ హరినాథ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు పి శ్రీనివాసులు, రాష్ట్ర మాజీ కార్యదర్శి పాలంకి సుబ్బరాయన్, నరసాపురం తాలూకా మాజీ అధ్యక్షులు ఆత్మూరి వెంకట నరసయ్య, ప్రస్తుత పశ్చిమ గోదావరి జిల్లా అడ్డహక్కు కమిటీ ఛైర్మన్ యువి పాండురంగారావు ఎన్నికల అధికారులుగా పాలకొల్లు యూనిట్ అధ్యక్షులు గూడాల హరి బాబు, సహాధ్యక్షులు రమేష్ రెడ్డి, నరసాపురం తాలూకా యూనిట్ మాజీ అధ్యక్షులు మామిళ్ల రామ సుబ్బారావు తదితరులు మాట్లాడారు.– నరసాపురం నూతన కార్యవర్గం –అనంతరం నరసాపురం తాలూక అధ్యక్షులుగా యం రమేశ్ చంద్ర, సహాఅధ్యక్షులు గా లీలా రాజేశ్వరి, కార్యదర్శిగా వరప్రసాద్,కోశాదికారిగా వివిఎన్ఆర్ కిశోర్,ఉపాధ్యక్షులుగా జీవీకే దుర్గా ప్రసాద్, పుల్లాజీ,ప్రసన్న కుమార్,సంయుక్త కార్యదర్శులు టి సురేశ్ బాబుమధు రామ్‌సాయి, డిశ్రీనివాసు, మహిళా సంయుక్త కార్యదర్శిగా నరసమ్మ, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా వినయ్ కుమార్ , పి ఫణీంద్ర కుమార్ , యస్ మనోహరం,కే రాగిణి ఎండి షౌకత్ అలీ, రాష్ట్ర సలహాదారులు బి అశోక్,కే సాంబ శివ రావు, కే విద్యాసాగర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## తడికలపూడి మానవత శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్



**పెదవేగి,మేజర్ న్యూస్ :** వేగివాడ గ్రామంలో జడ్పీహెచ్ పాఠశాలలో గురువారం పదవతరగతి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్, నైతిక విలువలు పట్ల అవగాహన సదస్సు జరిగింది. ఈ సమావేశం మానవతా జిల్లా కెరీర్ గైడెన్స్ సభ్యులు మరియు మానవత ఎడిటోరియల్ బోర్డు చైర్మన్ రామిశెట్టి గంగాధర్ నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే నైతిక విలువలు,పెద్దలపట్ల గౌరవం కలిగి ఉండాలని,విద్యార్థులు ఇష్టమైన కోర్సులు ఎంచుకొని తమ కెరియర్‌లో ముందుకు సాగాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం వేళ ప్రైవేటు క్లాసులు పెడుతున్న సందర్భంగా విద్యార్థులకు హెల్ది స్నాక్స్ 20 రోజులకు సరిపడా అందజేశారు.ఈ కార్యక్రమంలో మానవత జిల్లా కార్యవర్గ సభ్యులు నెక్కలపూడి సురేష్ బాబు, ప్రెసిడెంట్ పావులూరు గాంధీ,గ్రామ సర్పంచ్ పంది ప్రభావతి ,సొసైటీ అధ్యక్షులు కొనకళ్ళ శివమణి, కెరియర్ కమిటీ సభ్యులు డాక్టర్ దుర్గ ,సుకన్య, జాదం నరేష్ ,తాళ్లూరి శివాజీ ,కందేపి వెంకట్రావు కొనకల్ల వెంకట కృష్ణారావు,ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రామాలయానికి విద్యుత్ అలంకరణ



**చాట్రాయి, మేజర్ న్యూస్:–** అపర భద్రాద్రిగా పేరొందిన చనుబండ రామాలయ గోపురానికి ధనుర్మాసం సందర్భంగా కళ్ళు మిరిమిట్లు కొలిపేలా ప్రత్యేకంగా లైట్లు అలంకరించారు. శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత కోదండ రామస్వామి వారిని ధనుర్మాస సందర్భంగా తెల్లవారుజామున ప్రత్యేకముగా రోజుకొక పాశురంతో మేల్కొలిపి పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ వంశంపారంపర్య ధర్మకర్త పుచ్చకాయల చెన్నకేశవరెడ్డి తెలిపారు. గురువారం తిరుప్పావై మూడవ పాశురం పఠనంతో పూజాధికాలు నిర్వహించినట్లు తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు.

## విజిలెన్స్ కమిటీ తనిఖీతో మెమో జారీ



**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** మండలంలో పలు అంగన్వాడీ కేంద్రాలు సరైన టైంకు ప్రారంభించక పోవడం, పిల్లలు లేకపోవడం, నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలతో జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు డాక్టర్ వంటిపల్లి విజయకృష్ణ కొద్ది రోజుల క్రితం తనిఖీలు చేశారు. విజయ్ కృష్ణ తనికీలలో పనితీరు సరిగాలేని చోట తగిన పర్యవేక్షకులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖాధికారులకు సూచనలు చేశారు. దీనిపై పత్రికల్లోనూ కథనాలు వచ్చాయి. వీటిపై స్పందించిన ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారులు సంబంధిత అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పర్యవేక్షకులు, కార్యకర్తలకు మెమో జారీ చేశారు. కేంద్రాలను సక్రమంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

# విద్యాశాఖ సిబ్బంది కుమార్తె వైద్యానికి చేయూత



విద్యాశాఖలో క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్ గా పనిచేస్తున్న షేక్ బాజీ కుమార్తె అరుదైన దవడ సంబంధిత వ్యాధితో బాధపడుతూ గుంటూరులో ని కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శస్త్ర చికిత్సకు మూడున్నర లక్షలు అవసరమైన తరుణంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆగిరిపల్లి మండల శాఖ ఉపాధ్యాయుల వద్ద నుండి సేకరించిన రూ. 1,09,901ల మొత్తాన్ని మండల విద్యాశాఖ అధికారులు శిలారపు హేబేలు, కొవ్వలి ఆనందకుమార్ ల సమక్షంలో స్థానిక తాసిల్దార్ పి ఎన్ వి ప్రసాద్ బాధిత ఉపాధ్యాయుడికి అందజేశారు.

ఈ సందర్భంగా తాసిల్దార్ పిఎన్వి ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘం అంటే కేవలం ఉపాధ్యాయుల సర్వీసు సంబంధిత సేవలు అందించడమే కాకుండా, ఉపాధ్యాయులకు వారి ఆపద సమయంలో వారి ఆర్థిక అవసరాలను కూడా తీర్చే సంఘం రాష్ట్రోపాధ్యాయ సంఘం అని, వారి సేవలు అభినందనీయమని కొనియాడారు. ఎస్టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తాడి నరసింహారావు మాట్లాడుతూ ఎస్టియు సేకరించిన 1,09,801 తో పాటు మండల విద్యాశాఖ అధికారి 1 హేబెలు ఉపాధ్యాయుల వద్ద నుండి సేకరించిన 1,02వేలు, ఈదర హై స్కూల్ సిబ్బంది 76వేలు ఇతరులు 32వేలు మొత్తం కలిపి 3,20వేలు బాజీ కుమార్తె వైద్యానికి సాయం అందించినట్లు తెలిపారు. అనంతరం గ్రహీత బాజీ మాట్లాడుతూ తమ కుమార్తె వైద్యానికి మండలంలోని ఉపాధ్యాయులు అధికారులు అందరూ స్పందించి వారి ఆర్థిక సాయాన్ని అందజేయటం మా పాప చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నామని,తనకు జరగబోయే శస్త్రచికిత్స విజయవంతం కావాలని దానికి అందరూ ప్రార్థించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కె పవన్ కుమార్,రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆగిరిపల్లి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంకం వెంకటేశ్వరరావు,రామెళ్ళ సాంబశివరావు,సీనియర్ నాయకులు చౌటపల్లి సురేష్ కుమార్, షేక్ అబ్దుల్ హక్, జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిలర్ బిజె సుందరరావు, జిల్లా కౌన్సిలర్లు యు ఆర్ కె రాజు, మండల ఆర్థిక కార్యదర్శి రామిశెట్టి వెంకటేశ్వరరావు, మండల నాయకులు తోట కిషోర్, ఎన్ సుగుణ రావు, వి వేణుగోపాలరావు, చిల్లపల్లి శ్రీదేవి, డి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# యూత్ రెడ్డి క్రాస్ ఆధ్వర్యంలో చికిత్సపై అవగాహన



**కైకలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక వైవిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యూత్ రెడ్డి క్రాస్ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్సపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల యూత్ క్రాస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం హరిప్రసాద్ తెలియజేశారు.

కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై శ్రీలత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కైకలూరు ప్రభుత్వ వైద్య శాలకు సంబంధించిన అసిస్టెంట్ జనరల్ సర్జన్ డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ ఎయిర్, బ్రీతింగ్, సర్కులేషన్ ఈ మూడు ప్రథమ చికిత్సలో ప్రధానమైనవి అని ఇవి గనక ప్రతి ఒక్కరికి అర్థమైతే గనక అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చు అని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్య కోఆర్డినేటర్ డాక్టర్ డాక్టర్ ఆర్ జాల బాబు,గవర్నమెంట్ హాస్పిటల్ స్టాఫ్ షరీఫ్ , పూర్ణిమ. కళాశాల యూత్ రెడ్డి క్రాస్ వాలంటీర్స్ పాల్గొనగా,విద్యార్థుల నుంచి ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది అని, వారికి ఉన్న అనుమా నాన్నను నివృత్తి చేసుకోవడం జరిగిందని యూత్ రెడ్డి క్రాస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం హరిప్రసాద్ తెలియపరిచారు.

## గిరిజన ప్రాంతంలో పర్యటించిన చైర్మన్ చోళ బుచ్చిరెడ్డి



**కొయ్యలగూడెం రూరల్ ,మేజర్ న్యూస్ :** కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన గ్రామాలు, ముంపు గ్రామాలలో ఎంతో అభివృద్ధి జరిగిందని గిరిజన కమిషన్ చైర్మన్ చోళ బుచ్చిరెడ్డి అన్నారు. కొయ్యలగూడెం మండలం బిల్లిమెల్లి గ్రామానికి చెందిన ఎస్టీ కమిషన్ మెంబర్ కాకి లక్ష్మి గృహానికి విచ్చేసిన ఆయన సందర్భంగా వ్యాఖ్యానించారు. ఎస్టి మెంబర్ కాకి లక్ష్మి తో కలిసి పాఠశాలలను, ఆసుపత్రులను, హాస్టల్లో, తనిఖీని నిర్వహించారు. గిరిజన ప్రాంతాలలో ని ప్రజలకు విద్య వైద్యం మౌలిక వసతులపై అధికారులను ఆరా తీశారు. గిరిజన గ్రామాలలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల రమాదేవి,ఆకుల అరుణ ,చెరుకూరి రమ్య, తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపాలెం - ఆరుగొలను స్థల సేకరణలో సహకారం కావాలి



– రైతులతో సమావేశమైన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం నియోజకవర్గ అభివృద్ధి కోసం అవసరమైతే రైతుల సహకారం కావాలని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం లోని నవాబుపాలెం, ఆరుగులను ఆర్ఓబిల ఏర్పాటుకు స్థల సేకరణ కోసం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం కావాలని కోరారు. నవాబు పాలెం ఆరుగొలనులలో ఆర్ఓబిల ఏర్పాటుకు 7 ఎకరాల భూమి అవసరం అవుతుందని, అదేవిధంగా మారంపల్లి గ్రామానికి శాశ్వత రోడ్డు ఏర్పాటుకు అక్కడ ఉండే ఎకరం 70 సెంట్లు పొలం అవసరం అవుతుందన్నారు. భూమిని రైతులు ప్రభుత్వానికి అందిస్తే రైతులకు మార్కెట్ ధర ఇప్పించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. రైతులు ఆనందంగా ఉంటేనే మనం చేసే ఏ పనైనా విజయవంతం అవుతుందనే సిద్ధాంతాన్ని తాను నమ్ముతానన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అభివృద్ధికి పాము తోడుగా ఉంటామని ఆనందంగా ప్రభుత్వానికి భూమి అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎం సునీల్ కుమార్, డిప్యూటీ సర్వేయర్ రౌతు రామకృష్ణ, మండల సర్వేయర్ చక్రవర్తి, వీఆర్వోలు, నవాబు పాలెం కొత్తూరు ఆరుగలను మారంపల్లి రైతులు, కూటమి నాయకులు, పాల్గొన్నారు.

## రాజకీయ అనుభవజ్ఞులు కింజరపు రామ్మోహన్ నాయుడు



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** ప్రస్తుత రాజకీయాలలో అనుభవజ్ఞులు బహుముఖ ప్రజ్ఞాశాలి రాజకీయ దురంధరుడు కేంద్రమంత్రి గింజలకు రామ్మోహన్ నాయుడు అని రాష్ట్ర విప్, బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. గురువారం 17వ వార్డులో కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకల్లో భాగంగా 17వ వార్డులో గొర్రెల శ్రీధర్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కటింగ్, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల గుండెల్లో నిలిచిపోయే స్థానం కలిగిన రాజకీయ నాయకులలో ఒక్కరిగా రామ్మోహన్ నాయుడు నిలిచారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కేంద్ర స్థాయిలో సేవలు మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు ఆయన మొదటి స్థానంలో నిలుస్తారని ఆయన అన్నారు.

## క్రిస్మస్ వేడుకలో విప్ నాయకర్,'దేశం' నేత రామరాజు



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని బస్టాండ్ దగ్గర టాక్సీ స్టాండ్‌యూనియన్ ఆధ్వర్యంలో గురువారం రాత్రిజరిగిన క్రిస్మస్ వేడుకలలో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, ఆర్డీవో దాసి రాజు, ఏఎంసీచైర్మన్‌జక్కం శ్రీమన్నారాయణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ నెల ఎంతో పవిత్రమైనదని, క్రైస్తవులంతా ఈ నెలలో భక్తి శ్రద్ధలతో ఏసుక్రీస్తును ఆరాధిస్తారని అన్నారు. పట్టణ జనసేన అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని,కాకిలేటి ఆనంద్, బందెల రవీంద్ర,వట్టిప్రోలు సతీష్ టాక్సీ స్టాండ్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కంసానపల్లి చర్చిలో గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** ప్రేమ తత్వమే క్రీస్తు మార్గమని, ప్రతి ఒక్కరూ తోటి వారితో ప్రేమానురాగాలతో జీవనం సాగించాలని, ఏసుక్రీస్తు నందు నిరీక్షణ కలిగి ఉండాలని సి.ఎస్.ఐ కృష్ణ–గోదావరి అధ్యక్ష ఖండ విశ్రాంత సీనియర్ గురువు రెవ.పాకలపాటి ప్రభాకరరావు తెలిపారు.

కనసానపల్లి లోని పరిశుద్ధ పౌలు సిఎస్ఐ చర్చి ప్రాంగణంలో రెవ. డీకన్. కొల్లూరి ఐజక్ జాన్ ఆధ్వర్యంలో గురువారం గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ప్రత్యేక క్రిస్మస్ సందేశంలో మానవుల పాపపరిహారాధన క్రీస్తు ఈ లోకంలో జన్మించారని తెలిపారు. ముఖ్య అతిథులుగా తహసిల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్, ఎస్.ఐ కె.శుభశేఖర్, ఎంఈఓ కె.ఆనంద్ కుమార్ లు పాల్గొని క్రిస్మస్ కేకు కోసి, ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

క్రిస్మస్ కేకు, కొవ్వొత్తుల ప్రదర్శన, చిన్నారుల ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాస్టర్లు రెవ. జె. ఆనందరావు, బి. భగవాన్ దాస్, ఆమోసు, కె. విజయ్ డేనియల్, అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 5న జరిగే ఏపీ జేఏసీ రాష్ట్ర మహా సభను జయప్రదం చేయాలి





**– స్వచ్ఛందంగా ఉద్యోగులు హాజరు కావాలి : బొప్పరాజు వెంకటేశ్వర్లు**

**భీమవరం, మేజర్ న్యూస్ :** ఏపి జేఏసి అమరావతి రాష్ట్ర మహా సభ"ను విజయవాడ పట్టణంలోని తుమ్మలపల్లికళాక్షేత్రంనందు నిర్వహించబోతున్న సభలో రాష్ట్రములో గల 92 డిపార్టుమెంటు సంఘాలకు సంబందించిన సభ్యులు హాజరుకావాలని ఆంధ్ర ప్రదేశ్ రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ బొప్ప రాజు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ మహసభకు సన్నాహకంగా విజయవాడ దగ్గరలోని జిల్లాల సమావేశాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా మొదటిగా గురువారం భీమవరంలో ఇతర రాష్ట్ర నాయకులుతో కలసి జిల్లా స్థాయి సమావేశము నిర్వహించారు. ఈ సమావేశములో బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వము అనుసరిస్తున్న విధానములు, ఇటీవల ముఖ్య మంత్రి ఉద్యోగ సంఘములతో మనసు విప్పి మాట్లాడిన విషయములు అన్నియు తెలియజేసారు. అందులో భాగంగా ముఖ్యమంత్రి ఇచ్చిన మాట మేరకు ఇప్పటికే ఆర్టి.సి ఉద్యోగులు వేలాది మందికి పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చారని, అలాగే మహిళా ఉద్యోగినులకు చైల్డ్ కేర్ లీవ్ సర్వీస్ మొత్తంలో ఎప్పుడైనా వాడుకునేలా చారిత్రాత్మక ఉత్తర్వులు ఇటీవల జారీ చేశారని, వివిధ శాఖల్లో పనిచేసే అనేక మంది క్రింది స్థాయి ఉద్యోగుల పేర్లు కొంత కించపరిచే విధంగా ఉన్నందున అవన్నీ మార్పులు చేసేందుకు అన్ని శాఖాధిపతుల నుండి ప్రతిపాదనలు కోరుతున్నారని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ పూర్తి స్థాయిలో 60 రోజుల్లో వినియోగంలోకి తెచ్చేందుకు ఇప్పటికే ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులతో కూడిన రాష్ట్ర స్థాయి కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. కనుక 2026 ఫిబ్రవారం 5వ తేది గురువారం ఏపి జేఏసి అమరావతి రాష్ట్ర మహాసభకు హాజరుఅవ్వాలని పిలుపునిచ్చారు. గురువారం జరిగిన సమావేశములో పశ్చిమ గోదావరి జిల్లా మెన్ మహిళా విభాగలను ఏర్పాటు చేశారు.

– ప.గో.జిల్లానూతన కార్యవర్గం–ఏపీ జేఏసీ అమరావతి,పశ్చిమగోదావరి జిల్లా శాఖ బీ.వి.వి. సత్యనారాయణ, చైర్మన్, రెవెన్యూ శాఖ,పవన్ సత్యనారాయణ,జనరల్‌సెక్రటరీ,ఏపీ పీటీడీ డిపార్ట్మెంట్, యం.కనకారావు, ట్రెజరర్, ఆర్డబ్లీఎస్ డిపార్ట్మెంట్ ఏపీజేఏసీ అమరావతి భీమవరం జిల్లా మహిళా విభాగములోచైర్పర్సన్ గా డి.సుగుణ సంధ్య (రెవిన్యూ) జనరల్ సెక్రటరీగా బి.అరుణ ( ఆర్టీసీ )కోశాధికారిగా ఐ. గంగారత్నం (కొ ఆపరేటివ్ డిపార్ట్మెంట్ ) ఎన్నికయ్యారు.

ఈ సమావేశంలో టీవీ ఫణి పేర్రాజు పొన్నూరు విజయలక్ష్మి, కొన ఆంజనేయకుమార్,యస్ మల్లేశ్వరరావు, జి.అనుపమ, గరికపాటి బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెంలో 2వ రోజు రోడ్డు ఆక్రమణల తొలగింపు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** పట్టణంలో ప్రధాన రహదారుల వెంబడి అడ్డదిడ్డంగాఉన్నఆక్రమణలనుతొలగించి,వాహనదారులకు, పాదచారుల కు సాఫీగా ప్రయాణించే వీలు కల్పించేందుకు అధికారులు సమన్వయం తో ప్రత్యేక చర్యలు చేపట్టారు.ఏఎస్పీ సుస్మిత ఆదేశాలపై ప్రధాన రహదారుల వెంబడి అడ్డదిడ్డంగా ఉన్న ఆక్రమణలను తొలగించిన పోలీస్ అధికారులు.ఇన్స్పెక్టర్ ఎం.వి.సుభాష్, పోలీస్, మున్సిపల్,రెవెన్యూ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.ఆక్రమణల గుర్తింపు రోడ్డు పక్కన ఆక్రమణలు చేసి వాహనదారులకు,పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న ప్రాంతాలను అధికారులు గుర్తించారు.చిరు వ్యాపారులకు సూచనలు రోడ్డుపై అడ్డంగా ఉన్న చిరు వ్యాపారులు, తోపుడు బండ్ల వ్యాపారుల వల్ల ట్రాఫిక్ స్తంభిస్తున్న విషయాన్ని గమనించిన అధికారులు, వారికి ప్రత్యామ్నాయ ప్రాంతాలను సూచిస్తూ, రోడ్డుపై అవరోధాలు కలిగించ వద్దని హెచ్చరించారు.ట్రాఫిక్ నియంత్రణ ప్రధాన కూడళ్లలో అడ్డంగా ఉన్న కట్టడాలను, బోర్డులను తొలగించి రోడ్లను వెడల్పుగా మార్చడం ద్వారా ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నారు.

**– అధికారుల హెచ్చరిక –**ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రోడ్లను ఆక్రమించడం వల్ల అత్యవసర సమయాల్లో అంబులెన్స్లు, అగ్నిమాపక వాహనాలు వెళ్లడానికి కూడా ఆటంకం కలుగుతోందని, నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ట్రాఫిక్ సమస్యపై ఏఎస్పీ , కమిషనర్ చొరవ తీసుకుని రోడ్లను క్లియర్ చేయించడం పట్ల జంగారెడ్డిగూడెం పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈచర్య వల్ల పట్టణంలో ప్రయాణం సులభతరం అవుతుందని వాహన దారులు అభిప్రాయపడుతున్నారు.ఈ కార్యక్రమములో ఎస్ఐ వీర ప్రసాద్ ట్రాఫిక్ ఎస్ఐ కుటుంబరావు పోలీస్ సిబ్బంది,ఇతర డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# సంక్రాంతి లోపు రోడ్ల మరమ్మతులు పూర్తి

**– డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు**



**ఉండి,మేజర్ న్యూస్ :** వచ్చే సంక్రాంతి నాటికి రోడ్ల మరమ్మత్తులన్నీ పూర్తి చేస్తామని డిప్యూటీ స్పీకర్,ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం రోడ్లను గాలికి వదిలేసిందని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రోడ్లపై ప్రత్యేక దృష్టి సాధించి రోడ్ల మరమ్మత్తు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు.

ఉండి నియోజకవర్గంలో ఎక్కువగా ఆక్వా చెరువులు ఉండటం వల్ల భారీ వాహనాల రాకపోకలు సాగించడం తో రోడ్లు త్వరగా పాడైపోతున్నాయని అందుకు అనుగుణంగా సరికొత్త టెక్నాలజీతో రోడ్లు నిర్మిస్తున్నామని గ్రామాల్లో లింకు రోడ్లకు ఇప్పటికే శంకుస్థాపన చేయడం జరిగిందనిత్వరలోనే పనులు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అందుకు అనుగుణంగా ముందుకు వెళుతుందని ఆయన అన్నారు కోపల్లె వంతెన నాలుగు లైన్లు నిర్మాణానికి సంబంధించి శంకుస్థాపన జనవరి మొదటి వారంలో నిర్వహించడం జరుగుతుందని ఆరు నెలల వ్యవధిలోని నాలుగు లైన్ల వంతెనను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని వారు తెలిపారు. ఉండి నియోజకవర్గంలో స్వఛమైన త్రాగునీరు అందించడం కోసం కెనరా బ్యాంక్,నా మిత్రులు,దాతల సహకారంతో మైక్రో వాటర్ ఫిల్టర్స్ ఏర్పాటు చేసి ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తున్నామని వారు అన్నారు.ఉండి నియోజకవర్గ అభివ ృద్ధికి తాను పూర్తిగా కట్టుబడి ఉన్నానని ఉండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ముందున్న లక్ష్యమని ఆయన అన్నారు.

# సంప్రదాయ చేతివృత్తుల క్లస్టర్లతో భారీగా ఉపాధి : ఎంపీ పుట్టా మహేష్



**ఢిల్లీ/ ఏలూరు,మేజర్ న్యూస్ :** గత ఐదేళ్లలో సంప్రదాయ పరిశ్రమల పునరుత్పత్తి నిధి పథకం కింద దేశవ్యాప్తంగా ఏర్పాటు చేసిన క్లస్టర్లతో చేనేత, ఇతర చేతివృత్తుల కళాకారులకు భారీగా లబ్ది చేకూరిందని కేంద్ర సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లజే చెప్పారు. చేతివృత్తులకు సంబంధించిన చిన్న తరహా పరిశ్రమలు, చేనేత క్లస్టర్ల ఏర్పాటుపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు గురువారం లోక్ సభలో కేంద్రమంత్రి సమాధానం ఇచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ కు సంబంధించి వివరాలు కోరుతూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇస్తూ బాపట్ల, తూర్పు గోదావరి, గుంటూరు, విశాఖపట్నం, విజయనగరం, కడప జిల్లాల్లో క్లస్టర్లు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ 6 జిల్లాల్లో మొత్తం 10 సాంప్రదాయ చేతివృత్తుల, చేనేత క్లస్టర్లు ఉన్నాయని కేంద్ర మంత్రి తెలిపారు. వీటి ద్వారా 8,492 మంది వృత్తి పనివారలకు లబ్ది చేకూరగా వీరిలో 2,950 మంది మహిళలు ఉన్నారన్నారు. ఈ క్లస్టర్ల ద్వారా రాష్ట్రంలో 7,175 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని మంత్రి శోభా కరంద్లజే వెల్లడించారు.ఏలూరు జిల్లాకు సంబంధించి క్లస్టర్ ఏర్పాటు ప్రతిపాదన ఏదీ గత ఐదేళ్లలో కేంద్రం వద్దకు రాలేదని మంత్రి కరంద్లజే స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే చంటి నియామకం పట్ల జడ్‌పి చైర్‌పర్సన్ దంపతుల హర్షం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులుగా శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) నియమితులవ్వడం పట్ల ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ పట్ల నిబద్ధతతో, ప్రజాసేవలో అనుభవం కలిగిన నాయకుడైన బడేటి రాధాకృష్ణయ్య నాయకత్వంలో జిల్లా తెలుగు దేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్‌కు అనుగుణంగా, పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో చంటి కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ఈ సందర్భంగా బడేటి రాధాకృష్ణయ్య (చంటి)కి ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే బాలరాజు



**కొయ్యలగూడెం,రూరల్ మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాలలోని రోడ్ల అభివృద్ధి లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేర్కొన్నారు.మండలంలోని యర్రంపేట గ్రామంలో 60లక్షల రూపాయల తో డబ్ల్యూ బి.ఎం. రోడ్డు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి రోడ్డును అభివృద్ధి చేయడం జరుగుతుందని తద్వారా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.మరి ముఖ్యంగా మారుమూల గ్రామీణ ప్రాంతాల రైతులు పొలాలకు వెళ్లే రోడ్లను అభివృద్ధి చేస్తూ రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని బాలరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేనా పార్టీ పట్టణ అధ్యక్షుడు మాదేపల్లి శ్రీనివాస్,ఎర్రం పేట గ్రామ అధ్యక్షులు కామిశెట్టి సత్యనారాయణ, కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.